క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన


ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేస్తున్న ఆర్డీవో

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి, కమాన్‌పూర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మంథని ఆర్డీవో హనుమనాయక్ మంగళవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యంతో పాటు క్యూలైన్ల ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ ఆరిఫొద్దిన్, డిప్యూటీ తహసీల్దార్ సూదాటి కోటేశ్వరరావు, ఆర్ఐ సంధాని ఉన్నారు.

వాటర్ ట్యాంకు నిర్మాణానికి మట్టి సేకరణ



మంథని: మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ వాడలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి మంగళవారం మట్టి సేకరించారు. పట్టణంలోని ఆయా వార్డులకు మంచినీటి సరఫరా చేసేందుకు 8లక్షల లీటర్ల సామర్థ్యంలో ట్యాంకు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఆమోదం లభించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ రమ తెలిపారు. 15 మీటర్ల ఎత్తులో 22 కిలోమీటర్ల మేర పైపులైన్ నిర్మాణం ఉంటుందన్నారు. వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు బొప్పకట్ల హనుమంతు, వీకే రవి, కుర్ర లింగయ్య, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున్ ఉన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి


మాట్లాడుతున్న డీఆర్‌డీవో రవీందర్‌రాథోడ్

సుల్తానాబాద్‌రూరల్: ఉపాధిహామీ పనులకు వచ్చే కూలీలకు నీరు, నీడ సౌకర్యాలు కల్పించాలని డీఆర్‌డీవో రవీందర్‌రాథోడ్ అధికారులకు సూచించారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 6 నుంచి 10గంటలలోపు కూలీలు పని ముగించుకోవాలని సూచించారు. ఏపీవో మల్లేశ్వరి, జేఈ రాజ్‌కుమార్, కార్యదర్శి ఉన్నారు.

మేడే విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: మే డే ఉత్సవాలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు ఎల్.ప్రకాశ్, కార్యదర్శి రాజారత్న కోరారు. మంగళవారం ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ ఏఐటీయూసీ కార్యాలయంలో నాయకులతో కలిసి మే డే పోస్టర్ ఆవిష్కరించారు. ఏఐటీయూసీ ఆర్జీ–2 బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్, ఉపాధ్యక్షులు అన్నారావు, శాంసన్, సాంబాశివరావు, వెంకటేశ్వర్లు, బుర్ర తిరుపతి, రాజు, మహేందర్, కుమారస్వామి, నారాయణ, కృష్ణ, ఆంజనేయులు, నాగరాజు, శ్రీనివాస్, మధు, రోహిత్ రెడ్డి, రాయమల్లు పాల్గొన్నారు.

మేడే సంబరాల్లో పాల్గొనాలి

సుల్తానాబాద్: మండల కేంద్రాలతో పాటు గ్రామ, గ్రామాన బుధవారం నిర్వహించే మేడే సంబరాల్లో ప్రతి కార్మికుడు పాల్గొనాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ కోరారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించండి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఎన్టీపీసీ రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందించినట్లు రామగుండం రీజియన్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) ప్రధాన కార్యదర్శి భూమల్ల చందర్ తెలిపారు. ప్రమోషన్ పాలసీ, ఐటీఐ ప్రమోషన్ పాలసీ, తెలంగాణ ప్రాజెక్ట్‌లో కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకే ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఎన్టీపీసీ ప్రాజెక్టులో 35ఏళ్ల నుంచి 3,500 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉత్పత్తిలో భాగస్వాములు అవుతున్నారన్నారు. కార్మికుల జీతాభత్యాలు, అలవెన్సులు, ప్రమోషన్ పాలసీతో పాటు తదితర విషయాలపై ఒప్పందం చేసుకున్నప్పటికి యాజమాన్యం పూర్తిస్థాయిలో అమలు చేయడంలో జాప్యం చేస్తోందని ఆరోపించారు. జేఏసీ ఆధ్వర్యంలో విన్నవించినా పరిష్కారం కావడం లేదని వాపోయారు. కార్మికుల పెండింగ్ అంశాలను పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కరించాలని కోరినట్లు పేర్కొన్నారు.

‘పది’ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రతిభ

- వందశాతం ఉత్తీర్ణత సాధించిన పలు ప్రభుత్వ పాఠశాలలు

సుల్తానాబాద్ మండలంలో..


మౌనిక శరణ్య అలని

సుల్తానాబాద్‌రూరల్: పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. సుల్తానాబాద్ మండలంలోని కనుకుల, రేగడిమద్దికుంట, సాంబయ్యపల్లి, తొగర్రాయి, గర్రెపల్లి గురుకుల పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. గురుకుల పాఠశాలకు చెందిన అలని 9.8, రేగడిమద్దికుంటకుంట హైస్కూల్ విద్యార్థి హారిక 9.8, మోడల్ స్కూల్ విద్యార్థులు మౌనిక, శరణ్యలు 9.5జీపీఏ ఉత్తీర్ణత సాధించారు.

వందశాతం ఉత్తీర్ణత


కావటి శ్రావ్య సాయిహర్షిత పర్శ అమూల్య

ఓదెల: మండలంలోని కొలనూర్, ఓదెల, గుంపుల, కేజీబీవీ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఓదెల ఓదెలలో కేజీబీవీ పాఠశాలకు చెందిన కావటి శ్రావ్య 9.7, ఓదెల మోడల్‌స్కూలులో ఎస్.సాయిహర్షిత 9.5, పర్శ అమూల్య 9.5జీపీఏ మార్కులు సాధించారు.

ఇద్దరు విద్యార్థులకు 10జీపీఏ..


శ్వేత, 10జీపీఏ బాషిణి, 10జీపీఏ

జూలపల్లి: మండలంలోని ఆదర్శ, కస్తూర్బా బాలికల విద్యాలయంతో పాటు ఐదు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పరీక్ష రాశారు. ఇందులో ఇద్దరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు 10జీపీఏ, మరో ఏడుగురు 9.7 జీపీఏ సాధించారు. మండలవ్యాప్తంగా 94.6శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో కవిత తెలిపారు.

కమాన్‌పూర్‌లో 92.74శాతం ఉత్తీర్ణత


శృతి అక్షయ

కమాన్‌పూర్: మండలంలోని మూడు జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 92.74 శాతం ఉత్తీర్ణత సాధించారు. రొంపికుంట పాఠశాలకు చెందిన బి.శృతి 9.8, ఎ.అక్షయ 9.8 జీపీఏ సాధించారు.

రామగుండం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో..

రామగుండం: హైస్కూల్‌లో 69 మంది పరీక్షలు రాయగా 56 మంది ఉత్తీర్ణత సాధించి 81% సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు అజ్మీరా శారద తెలిపారు.

ఎలిగేడులో 98శాతం ఉత్తీర్ణత..


శ్రీజ దినేశ్ సంకీర్తన


తేజశ్విని

ఎలిగేడు: మండలంలో 98శాతం ఉత్తీర్ణత సాధించారు. ధూళికట్ట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 33 మందికి 33మంది ఉత్తీర్ణులయ్యారు. సుల్తాన్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 22 మందికి 22మంది, ఎలిగేడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 31మందికి 29మంది, ధూళికట్ట, సుల్తాన్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి. సుల్తాన్‌పూర్ పాఠశాలకు చెందిన ధనకంటి శ్రీజ 9.5 జీపీఏతో మండల టాపర్‌గా నిలవగా, ఎలిగేడు పాఠశాలకు చెందిన కోడూరి సంకీర్తన 9.3, ధూళికట్ట పాఠశాలకు చెందిన ఎం.తేజశ్విని 9.3జీపీఏ, సుల్తాన్‌పూర్ పాఠశాలకు చెందిన ఆడెపు దినేశ్ 9.3జీపీఏతో ద్వితీయస్థానంలో నిలిచారు. ధూళికట్ట పాఠశాలకు చెందిన హర్షిత 9.2జీపీఏ సాధించింది.

ఎన్టీపీసీ విద్యార్థుల సత్తా..


రుషీధర్ సల్మాన్ తౌఫిక్


అమూల్య సాహిత్య

జ్యోతినగర్: తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ హైస్కూల్ (బాలురు)లో 97.9 శాతం ఉత్తీర్ణత సాధించారు. రుషిధర్ 9.5, సల్మాన్ 9.3, నౌమాన్ తౌఫిక్ 9.3, మరో ఐదుగురు 9.2, నలుగురు 9జీపీఏ సాధించారు. ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో 85.5శాతం ఉత్తీర్ణత సాధించారు. అమూల్య 9.2, సాహిత్య 9జీపీఏ సాధించారు.

సుల్తానాబాద్‌లో..


అరవింద్

సుల్తానాబాద్: పట్టణ పరిధి శాస్త్రినగర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యార్థి అరవింద్ 10జీపీఏ సాధించాడు.

మంథనిలో..


విశాల్ యశ్వంత్ అనస్మిక

మంథని: మంథని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో వందశాతం ఫలితాలు వచ్చాయి. ఇక్కడి విద్యార్థి గుమ్మడి శశాంక్ 9.5 జీపీఏ సాధించాడు. మంథనిలోని బాలికల ఉన్నత పాఠశాలలో 51 మంది ఉత్తీర్ణులు అయ్యారు. దీప్తి 9.7, పెండ్యాల శ్రీనిధి 9.5 జీపీఏ సాధించారు. గుంజపడుగు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 42 మంది పాసయ్యారు. తన్వి 9.3 జీపీఏ సాధించింది. మంథనిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విశాల్, యశ్వంత్ 9.7 జీపీఏ సాధించారు. ఎక్లాస్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనస్మిక 9.7 జీపీఏ సాధించింది.

ముత్తారంలో 98.6శాతం ఉత్తీర్ణత


అక్షర శ్రావ్య

ముత్తారం: మండలంలో విద్యార్థులు 98.6శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని కస్తూర్బాలో మేడగొండ అక్షర 9.8, మోడల్ స్కూల్‌లో మదాసి శ్రావ్య 9.8, లక్కారం జెడ్పీ పాఠశాలలో కె.సుకన్య 9.8 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. పోతారంలో వై.రాజ్‌కుమార్ 9.7, మోడల్ స్కూల్‌లో శ్రీపతి సంజన, మిన్నపురం రచన 9.7, పెరం రోషిణి, వేల్పులు సాద్విక, పందిల్ల కావ్య, మాయ నిహారిక, కాల్వ మణిదీప్‌రెడ్డి 9.5గ్రేడ్ సాధించారు. ముత్తారం కేజీబీవీలో గర్రెపల్లి వర్షిణి, గోనెల చైతన్య 9.5, గుర్రాల అక్షిత, గాజుల శ్రీజ 9.3గ్రేడ్‌లు సాధించారు.

కాల్వశ్రీరాంపూర్ మండలంలో..


అజయ్‌కుమార్ మేఘన

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గంగారం, వెన్నంపల్లి, తారుపల్లి, మొట్లపల్లి, పెగడపల్లి, కేజీబీవీ(కాల్వశ్రీరాంపూర్), మల్యాల జెడ్పీ హైస్కూళ్లు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. పెగడపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన కూస మేఘన 9.8 జీపీఏ, సైండ్ల అజయ్‌కుమార్ 9.8 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

ఎఫ్‌సీఐ జిల్లా పరిషత్ పాఠశాలలో..

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 19 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 19 మంది ఉత్తీర్ణత సాధించారు. నాంపల్లి చరణ్ తేజ 8.8 జీపీఏ సాధించాడు.

పాలకుర్తి మండలంలో 90శాతం ఉత్తీర్ణత

పాలకుర్తి: మండలవ్యాప్తంగా 90శాతం ఉత్తీర్ణత సాధించారు. బసంత్‌నగర్ జెడ్పీ పాఠశాల విద్యార్థి రోషిణి నాయక్ 9.8జీపీఏ సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. ఈసాలతక్కళ్ళపల్లి, పాలకుర్తి, కన్నాల, కస్తూర్బా పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.

8 ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం


వినయ్‌కుమార్

ధర్మారం: మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వినయ్‌కుమార్ 9.8 జీపీఏ సాధించారు.

గురుకులాల్లో..

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల బాలుర(రామగుండం)లోని ఊరగొండ అభిజిత్, నల్లాల రాంచరణ్, వి.శ్రీరాంచరణ్, 10జీపీఏ సాధించారు. అఖిల్‌వర్మ, జశ్వంత్, జి.విష్ణువర్ధన్, 9.8జీపీఏ సాధించారు. అలాగే మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఎనిమిది మంది 10జీపీఏ సాధించారు.

చేతిగుర్తుకు ఓటేసి గెలిపించాలి


ఓటు అభ్యర్థిస్తున్న గడ్డం వంశీకృష్ణ

కాల్వశ్రీరాంపూర్: చేతిగుర్తుకు వేసి తనను గెలిపించాలని కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాల్వశ్రీరాంపూర్‌లో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ఆరునూరైనా మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే విజయరమణారావుతో కలిసి పత్తిపాక రిజర్వాయర్ ద్వారా డి–86, డి–83 ఎస్సారెస్పీ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించే బాధ్యత తీసుకుంటానన్నారు. పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ఆప్కాబ్ మాజీ చైర్మన్ చేతి ధర్మయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉపాధి

ఓదెల: కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం ఓదెల జగదాంబ సెంటర్‌లో జరిగిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలన్నారు. మల్లికార్జునస్వామి దేవస్థానం అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, మండలం అధ్యక్షుడు మూల ప్రేంసాగర్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీచైర్మన్ గోపు నారాయణరెడ్డి, ఎంపీటీసీ రాగిడి రవీందర్‌రెడ్డి, జాతర చైర్మన్ దేవిడి శ్యాం రెడ్డి, నాయకులు చీకట్ల మొండయ్య, బోడకుంట శంకర్, గట్టుయాదవ్, కృష్ణ, దొడ్డె స్వామి, తీర్థాల వీరన్న, మడుపు అంజయ్య పాల్గొన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జిగా శ్యాం



రామగుండం: పట్టణానికి చెందిన పల్లికొండ శ్యాం కాంగ్రెస్ పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. మంగళవారం రాష్ట్ర కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే ఓటు వేయండి


పెద్దపల్లిరూరల్: ప్రచారంలో నాయకులు

పెద్దపల్లిరూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని ఎమ్మెల్యే విజయరమణారావు కోరారు. పెద్దపల్లి మండలంలోని కనగర్తి, కాపులపల్లి, రాగినేడు, కుర్మపల్లి, బ్రాహ్మణపల్లి, బొంపల్లి, మేరపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి పనులు చేసుకుంటున్న కూలీల వద్దకే వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. జెడ్పీటీసీ రామ్మూర్తి, ఎంపీటీసీ ఎడెల్లి శంకర్, నాయకులు రాజేందర్, మండల సత్యనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, గుమ్మడి విజయ్, సూత్రపు పరమేశ్వర్, పూదరి మహేందర్, ప్రదీప్, వీరేశం, లక్ష్మణ్, రాజు, పోచాలు, సునీల్, తిరుపతి, చొక్కయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిరిశెట్టి సతీశ్‌కుమార్, ఇఫ్తాకార్ అహ్మద్, శ్రీనివాస్, ఇబ్రహీం, బుగ్గ రాములుగౌడ్, తార, రజిత పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి అన్నారు. మంగళవారం రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 16వ డివిజన్ ఏరియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్‌తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించాలని కోరారు. దాసరి రాజిరెడ్డి, దేవనపల్లి చక్రపాణి, గౌస్ పాషా, సల్లావుద్దీన్, అవినాష్, ఓదెలు, వెంకటరాంరెడ్డి, కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, నారాయణ, జంపన్న పాల్గొన్నారు.

పొత్కపల్లిలో ఉపాధికూలీలతో ప్రచారం

ఓదెల: మండలంలోని పొత్కపల్లిలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు వంగ శ్రీనివాస్, మాజీవైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య పాల్గొన్నారు.

ఐదో డివిజన్‌లో..

జ్యోతినగర్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయమని డీసీసీ అధికార ప్రతినిధి వెంగల బాపు అన్నారు. మంగళవారం ఐదో డివిజన్ మల్కాపూర్ ఏరియాలో మాజీ కార్పొరేటర్ వెంగల పద్మలత, డివిజన్ అధ్యక్షుడు ఉప్పరపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచారం చేశారు. తోట వెంకటేశ్, బరిగెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వంశీకృష్ణను ఆశీర్వదించాలి


కాల్వశ్రీరాంపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించుకుందామని పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, మాజీ సర్పంచు తులా మనోహర్‌రావు ప్రజలను కోరారు. మండలంలోని కిష్టంపేట, మీర్జంపేట, తారుపల్లి గ్రామాల్లో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, జిల్లా నాయకులు బాజీ పటేల్, శ్రీనివాస్, దేవేందర్, కేకె గౌడ్, గీస రాజయ్య పాల్గొన్నారు.

మోదీ పాలనలోనే దేశం అభివృద్ధి


బీజేపీ ర్యాలీలో జెడ్పీటీసీ సంధ్యారాణి

పాలకుర్తి: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి, పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి అన్నారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు మద్దతుగా మంగళవారం బసంత్‌నగర్‌లో ప్రచారం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి రాం మందిర్ వరకు ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

గోదావరిఖని: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను గెలిపించాలని మంగళవారం స్థానిక జనగామ మండలంలోని జీఎంకాలనీ ఏరియాలో ప్రచారం నిర్వహించారు. జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, బూత్ అధ్యక్షుడు రాదండి శ్రీనాథ్, నాయకులు భాషవేణి సంతోష్, శ్రీకాంత్, సంతోష్, అనిల్, కుమార్, వినయ్, వెంకటేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కమాన్‌పూర్ ఎంపీటీసీ–2 రాజీనామా

కమాన్‌పూర్: కమాన్‌పూర్ ఎంపీటీసీ–2 బోనాల వెంకటస్వామి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ప్రకటించారు. వెంకటస్వామి మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలతో ఎంపీటీసీ పదవికి రాజీనామ చేస్తున్నానని తెలిపారు. రాజీనామా పత్రాన్ని జెడ్పీ సీఈవోకు అందజేసినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను నమ్మొద్దు


కాల్వశ్రీరాంపూర్: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు మరోసారి నమ్మి పోసపోవద్దని బీఆర్‌ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారుగుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని మంగోపేట, వెన్నంపల్లి, కూనారం గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ నూనేటి సంపత్, ఎంపీటీసీ జట్టి దేవేందర్, కొల్లూరి రమాదేవి, నాయకులు నిదానపురం దేవయ్య, కొట్టె రవీందర్, సమ్మయ్య, జనార్దన్, సదానందం, నాగభూషణం, సత్యనారాయణ పాల్గొన్నారు. నాడెం మల్లారెడ్డి, అమరగాని శ్రీనివాస్, మేర శ్రీనివాస్, ఇలియాస్, పెద్దాపూర్‌లో గంగయ్య, మద్దెల నరేశ్, వెంకటేశ్, అంజయ్య ఉన్నారు.

ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి

ఎలిగేడు: పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ తానిపర్తి స్రవంతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని రాములపల్లిలో ఉపాధిహామీ పని ప్రదేశం వద్ద ప్రచారం చేశారు. కారు గుర్తుపై ఓటు వేయాలని కూలీలను అభ్యర్థించారు. నాయకులు తానిపర్తి మోహన్‌రావు, రాజకొమురయ్య, కనుకయ్య, కోమల్‌రెడ్డి, విజయ్, పోచాలు, సదయ్య, నర్సింగం పాల్గొన్నారు.

జూలపల్లి: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రఘువీర్‌సింగ్ కోరారు. మండల కేంద్రంలో ఉపాధిహామీ పని స్థలం వద్ద ప్రచారం నిర్వహించారు. పెద్దాపూర్‌లో తొగరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. జూలపల్లిలో లోక రవీందర్‌రెడ్డి, తమ్మడవేని మల్లేశ్,

వారసంతలో ప్రచారం

ధర్మారం: బీఆర్‌ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ ధర్మారం వారసంతలో మంగళవారం పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పుస్కూరి జితేందర్ రావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మిట్ట తిరుపతి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వాలి

సుల్తానాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని మంగళవారం మండలంలోని నీరుకుల్ల, కదంబాపూర్, కనుకుల గ్రామాల్లో ఎంపీపీ బాలాజీరావు, బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. నాయకులు రాజమల్లు, శంకర్, అజయ్, రవీందర్, నారాయణ పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సాలో క్యాంపస్ డ్రైవ్



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం మెడికో ఇంక్ కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. క్యాంపస్ డ్రైవ్ నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పించడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏవో పవన్‌కుమార్ అన్నారు. కంపెనీ ప్రతినిధులు సచిన్‌నాథ్, అభిలాష్, నవీన్‌రెడ్డి, దీపిక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



సుల్తానాబాద్: సుల్తానాబాద్ మాజీ జెడ్పీటీసీలు గుర్రాల మల్లేశం, లావణ్య బీజేపీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. మంగళవారం కరీంనగర్‌లోని ఆయన నివాసంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలు లక్ష్మణ్, 200మంది పలు సంఘాల నాయకులు ఆయన ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు.

సంక్షిప్త వార్తలు

కాంగ్రెస్‌కు బీసీల ఐక్యవేదిక మద్దతు

సుల్తానాబాద్: కాంగ్రెస్ అభ్యర్థులకు బీసీల ఐక్యవేదిక పూర్తి మద్దతు ఇస్తుందని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆరె మహేందర్ అన్నారు. మంగళవారం సుల్తానాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ ఆరె దశరథం, అధ్యక్షుడు మేడవరపు రాజేశ్‌కుమార్, బీసీ సంఘం నాయకులు విష్ణువర్ధన్, శీను, రవీందర్‌గౌడ్, సాయి ముదిరాజ్, విక్రమ్ పటేల్, శీను గౌడ్, రాజేశ్ పాల్గొన్నారు.

ఆర్థిక క్రమశిక్షణతో మహిళా సాధికారత

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో మంగళవారం ఉపాధిహామీ కూలీలకు ఆర్థిక క్రమశిక్షణ, మహిళా చట్టాలపై సీడీపీవో కవిత, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ అవగాహన కల్పించారు. మహిళా సాధికారత, గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని సూచించారు. పని ప్రదేశాల్లో మహిళలపై హింస, దాడులు, అరాచకాలు జరిగినప్పుడు సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నంబర్స్, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లు, సఖి సేవ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సెక్రటరీ ప్రకాశ్, అంగన్వాడీ సూపర్‌వైజర్ పుష్పలత పాల్గొన్నారు.

ఇసుక డంపు స్వాధీనం

మంథని: మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద అక్రమంగా నిల్వ ఉన్న ఇసుక డంపును మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడకు వెళ్లగా సుమారు 20 ట్రాక్టర్ల ఇసుక లభ్యమైందని, గుర్తించిన ఇసుకను తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు ఆర్ఐ పేర్కొన్నారు.

పౌర హక్కులపై అవగాహన ఉండాలి

కాల్వశ్రీరాంపూర్: పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ జాహెద్ పాషా అన్నారు. మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటలో మంగళవారం రెవెన్యూ అధికారులు పౌరుల హక్కులు, బాధతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో రామ్మోహనాచారి, ఏవో నాగార్జున, ఎంపీవో గోవర్ధన్, డిటి ధీరజ్, ఆర్ఐలు ఉదయశ్రీ, నర్సింగం, కార్యదర్శి, నాయకులు పాల్గొన్నారు.

అప్పన్నపేటలో సివిల్‌రైట్స్‌డే

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో మంగళవారం సివిల్‌రైట్స్‌డే నిర్వహించారు. దళిత కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. మండల పరిషత్ అధికారి సుదర్శన్, ఆర్ఐ ఇంత్యాజ్, కార్యదర్శి పాల్గొన్నారు.

గూడెంలో..

ఓదెల: మండలంలోని గూడెంలో సివిల్ రైట్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ యాకన్న, ఆర్ఐ నర్సింగ్, కార్యదర్శి దిలీప్, ఏఎస్సై లక్ష్మీరాజం, మాజీ ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మ పట్నాలు


ఒగ్గు కథ చెప్తున్న బైండ్ల పూజారులు

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని పూసాలలో పద్మశాలీల ఆధ్వర్యంలో ఎల్ల మ్మ తల్లి పట్నాలను బైండ్ల పూజారులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఊరేగింపుగా బయలుదేరి శివసత్తుల పూనకాలతో ఎల్లమ్మ తల్లి ఆలయం చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒడిబియ్యం పోసి వేడుకలను పూర్తి చేశారు.